# ఆదిలాబాద్ వార్త



అదిలాబాద్, మంచిర్యాల, అసిఫాబాద్, నిర్మల్,

ఆదివారం 7, మే 2023 | 8 పేజీలు


## ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రజావాణి



ఫిర్యాదులు స్వీకరిస్తున్న జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు

2వ పేజీలో...

అర్జీలు స్వీకరించిన జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు పాల్గొన్న సిర్పూర్ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప

*చింతలమానేపల్లి, ప్రభాతవార్త :* ప్రజల వద్దకే జిల్లా కలెక్టర్ వెళ్లి వారి సమస్యలు తెలుసుకొని అర్జీలు స్వీకరించి వెంటనే సమస్యల పరిష్కారం కోసం చర్యలు చేపడుతూ ... నూతన ఒరవడికి శ్రీకారం చుట్టారు

## నీటి పారుదల ప్రాజెక్టుల్లో.....

# వేగం పెంచాలి

2 లో..



సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి

*నిర్మల్ కలెక్టరేట్, ప్రభాతవార్త :* నిర్మల్ జిల్లాలో చేపట్టిన నీటిపారుదల ప్రాజెక్టులు, కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా చేపట్టిన ప్యాకేజీ 27,28 పనులతో పాటు భూసేకరణ, నష్టపరిహారం తదితర పనులను వేగంగా పూర్తి చేయాలని రాష్ట్ర అటవీ, పర్యావరణ, న్యాయ, దేవాదాయశాఖ మంత్రి అల్లోల ఇందక్రరణ్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. నిర్మల్ జిల్లాలో కొనసాగుతున్న ఇరిగేషన్ ప్రాజెక్టు పనుల పురోగతిపై మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి శనిఆరం కలెక్టర్‌కార్యా లయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు.



2 లో..

## ప్రజా సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాల నిర్వహణపై ప్రత్యేక

# చర్యలు తీసుకోవాలి

*ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త :* ప్రభుత్వం చేపట్టిన ప్రజా సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల నిర్వహణపై ప్రత్యేక చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి అన్నారు. శనివారం హైదరాబాద్ నుండి ఉన్నతాఇకారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కంటి వెలుగు, ఆరోగ్య మహిళ, ధాన్యం కొనుగోలు, ఇండ్ల స్థలాల నమోదు, ఇండ్ల స్థలాల క్రమబద్దీకరణ, రెండు పడకల గదుల ఇండ్ల నిర్మాణం, అయిల్‌ఫామ్ అంశాలపై జిల్లా కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, అధికారులతో సమీక్షసమావేశం నిర్వహించారు.

## దేశానికి తెలంగాణ రాష్ట్రం

# రోల్ మోడల్

2 లో..



మాట్లాడుతున్న మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి

*నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :* తెలంగాణ రాష్ట్రాన్ని దేశానికి ఒక రోల్ మోడల్‌గా చేయడానికి ముఖ్యమంత్రి కేసీఆర్ ఒక విజన్‌తో పనిచేస్తున్నారని రాష్ట్ర అటవీ, పర్యావరణ, న్యాయ, దేవాదాయశాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి అన్నారు. నిర్మల్ పట్టణ బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనాన్ని దివ్యాగార్డెన్‌లో శనివారం నిర్వహించారు.



## మంద ఎరువుతో....

# భూమికి సారం

-తక్కువ ఖర్చుతో ఎక్కువ లాభం -పర్యావరణ పరిరక్షణకు దోహదం

-వేసవిలో ఏర్పాటుకు అవకాశం

*హాజీపూర్, ప్రభాతవార్త* పంటలో సాగులో కెమికల్స్ రసాయన మందుల వాడకం పెరగడంతో భూసారం తగ్గి దిగుబడి పై ప్రభావం చూపుతుంది, నేలల సారాన్ని పెంచు కునేందుకు రైతులు సేంద్రియ సాగుపై దృష్టి సారిస్తున్నారు.



వివరాలు 2 లో..

# నోరూరిస్తున్న తాటి ముంజలు

-పట్టణాల్లో జోరుగా విక్రయాలు



*హాజీపూర్, ప్రభాతవార్త* వేసవి కాలం వచ్చిందంటే రోడ్డుకి ఇరువైపులా కనిపిస్తున్న తాటి చెట్లకు నోరూరించే తాటి ముంజలు కనిపిస్తాయి. మజా ముంజలు వేసవిలో దాహం తీర్చడమే కాకుండా మంచి ఆరోగ్యాన్ని కూడా ఇస్తాయని నిపుణులు తెలుపుతున్నారు.

2 లో..

# నీటి పారుదల ప్రాజెక్టుల్లో వేగం పెంచాలి

నిర్మల్ కలెక్టరేట్, ప్రభాతవార్త :

**మొదటిపేజి తరువాయి :** ప్యాకేజీ 27,28, సదర్‌మాట్ బ్యారేజీ, చెడ్‌డ్యామ్ నిర్మాణాలు, చెరువుల మరమ్మత్తులు, పునరుద్ధరణ, సుందరీకరణ పనులపై ఇందులో మంత్రి చర్చించారు. ప్యాకేజీ 27 ద్వారా సాధ్యమైనంత త్వరగా చెరువులకు నీళ్లు అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్యాకేజీ 28లో కాంట్రాక్టర్ పనులు చేపట్టకపోవడంతో పాత టెండర్లను ఇప్పటికే రద్దు చేశామని, కొత్త టెండర్ల ప్రక్రియ త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదే




శించారు. ప్యాకేజీ 27,28 పనులు పూర్తయితే లక్ష ఎకరాల ఆయకట్టుకు సాగునీరందుతుందని పేర్కొన్నారు. సదర్మాట్ బ్యారేజ్ గేట్ల బిగింపు, ప్రక్రియను వేగవంతం చేసి, జూన్ నెలాఖరు వరకు పనులు పూర్తయ్యేలా చూడాలన్నారు. చెరువుల సంరక్షణ, సుందరీకరణ, చెరువుకట్టల పటిష్టం, డ్రైనేజీ నీరు చేరక ఉండా డైవర్షన్, చానెళ్ల నిర్మాణం, వాకింగ్ ట్రాక్, పచ్చదనం సహా పలు ఇతర అభివృద్ధి పనులు వెంటనే పూర్తిచేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. పనులను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలన్నారు. ఈ సమావేశంలో కలెక్టర్ వరుణ్‌రెడ్డి, మున్సిపల్ చైర్మెన్ గంగ్రడత్ ఈశ్వర్, నీటి పారుదలశాఖ రెవెన్యూ మున్సి పల్ శాఖల అధికారులు, ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొ న్నారు.

# ప్రజా సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల నిర్వహణపై ప్రత్యేక చర్యలు తీసుకోవాలి

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త

**మొదటిపేజి తరువాయి :** ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ ప్రజా సంక్షేమం దిశగా ప్రభుత్వం అనేక సంక్షేమ, అభివృద్ధి పథకాలు ప్రవేశపెట్టిన అమలు చేయడం జరుగుతుందని, జిల్లాలో చేపట్టిన పనులపై అధికారులు ప్రత్యేక దృష్టిసారించి నిర్దేశిత గడువులోగా పనులు పూర్తి చేయడంతో పాటు అర్హులైన లబ్ధిదారులకు పథకాల ఫలాలు ఉండేవిధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ భవనంలో గల వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు జిల్లా అదనపు కలెక్టర్‌లు రాజేశం, చాహత్ బాజ్‌పాయితోకలిసి వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మహిళల ఆరోగ్య దృష్ట్యా ప్రభుత్వం చేపట్టిన ఆరోగ్యం కేంద్రాలలో భాగంగా జిల్లాలోని తిర్యాణి మండలం గిన్నెధరి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, దహెగాం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ఆరోగ్య మహిళా కేంద్రాలు ఏరాటు చేసి వైద్య సేవలు అందించడం జరుగుతుందని, ఆశ ఆరోగ్య కార్యకర్త ద్వారా గ్రామాలలో మహిళలకు అవగాహన కల్పించి వైద్య సేవలు వినియో గించుకునే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. కంటి వెలుగు కార్యక్రమంలో భాగంగా జిల్లాలో ఏర్పాటుచ ఏసిన కంటి వెలుగు శిబిరాలు విజయవంతంగా కొనసాగుతున్నాయని, జిల్లాలకు కేటాయించిన లక్ష్యానికి చేరువలో ఉన్నామని, శిబిరాలకు హాజరైన వారికి పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందించడంతో పాటు అవసరమైన వారికి రీడింగ్ కంటి అద్దాలు, ప్రిస్క్రిప్షన్ కంటి అద్దాలను అందించడం జరుగుతుందని తెలిపారు. రైతుల సంక్షేమం దృష్ట్యా ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి ధాన్యం విక్ర యిం




చేందుకు వచ్చే రైతులకు ఎలాంటి అసౌ కర్యాలు కలగకుండా పూర్తిస్థాయిలో ఏర్పాటు చేయడం జరిగిందని, గన్ని సంచులు, టార్పాలిన్లను అందుబాటులో ఉంచామని తెలిపారు. సాంఘిక సంక్షేమ శాఖ ఆద్వర్యంలో గతంలో పంపిణి చేసిన ఇండ్ల స్థలాలలో ఇండ్లు నిర్మించకుండా స్థలాలుగా ఉన్న వాటిని గుర్తించి ఆన్‌లైన్‌లో నమోదు చేసేందుకు చర్యలు తీసుకుంటామని, ప్రభుత్వం ఉత్తర్వులు 58,59 ప్రకారం దరఖాస్తు చేసుకున్న వారిలో అర్హులైన వారికి ఇంటి స్థలాల క్రమబద్ధీకరణ కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని 59 కింద గుర్తించబడిన అర్హులైన లబ్దిదారులు డబ్బులు చెల్లించిన వారికి కన్వెక్షన్ బీడ్ అందజేసి పట్టాలు పంపిణి చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం కింద కాగజ్‌నగర్ పట్టణంలో నిర్మాణమైన రెండు పడక గదుల ఇండ్ల నిర్మాణం పూర్తి చేసి లబ్దిదారుల ఎంపిక ప్రక్రియ జరుగుతుందని తెలిపారు. జిల్లాలో ఆయిల్‌ఫామ్ సాగు చేసుకునేందుకు దరఖాస్తు చేసుకున్న రైతుకలు నీటి వసతి, తమ వాట డబ్బులు చెల్లించిన రైతులకు మొక్కల పంపిణి చేయడంతో ఆపటు పంట సాగుపై అవగాహన కల్పించడం జరుగుతుందని , జిల్లాలో అయిల్ ఫామ్ పంట సాగు విస్తీర్ణం పెంపొందించే విధంగా రైతులను ప్రోత్సహించడం జరుగుతుందని తెలిపారు. వచ్చే ఖరీఫ్ సీజన్‌లో రైతులకు వ్యవసాయ శాఖ ద్వారా విత్తనాలు, ఎరువుల వినియోగంపై అవగాహన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో చేపట్టిన సంక్షేమ అభివృద్ధి పథకాల నిర్వహణపై సంబందిత శాఖల అధికారులతో పర్యవేక్షించడం జరుగు తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డిఓ రాజేశ్వర్, సంబంధిత శాఖల అధికారులు, పాల్గొన్నారు.

# మంద ఎరువుతో భూమికి సారం

హాజీపూర్, ప్రభాతవార్త

**మొదటిపేజి తరువాయి :** గ్రామీణ ప్రాంతాల్లో పశువుల సంఖ్య తగ్గుతుండంతో పెంట ఎరువు కొరత ఏర్పడు తుంది. పెంట ఎరువుకు ప్రత్యామ్నాయంగా గొర్రెల మందలను ఏర్పాటు చేస్తుంటారు. ఆయా ప్రాంతాల నుంచి జీవాలను మేపుతూ వచ్చే మందల కాపరులు రోజువారిగా డబ్బులు తీసుకుంటూ పొలాల్లో మందలను నిలుపుతారు. వేసవి ప్రారంభం నుంచి వర్షాకాలం వచ్చే వరకు వీరు అందుబాటులో ఉంటారు. అవసరమైన వారు పొలాల్లో మందలను ఏర్పాటు చేసుకుంటే ప్రయోజనం ఉంటుందని వ్యవసాయ నిపుణులు సూచిస్తున్నారు.

**-నాణ్యమైన ఎరువు...**

కోతలు పూర్తవగానే పంట పొలాల్లో మిగిలిన అవశేషాలను, పొటాల గట్లపై ఉన్న గడ్డ పరకలను చెట్ల ఆకులను మేపుతూ ముందుకు సాగుతారు. ఒక్కో మందలో వెయి నుంచి రెండు వేల జీవాలు ఉంటాయి. రైతులు కోరితే రోజు వారిగా డబ్బులు తీసుకొని పొలాల్లో మందలు నిలుపుతుంటారు. తక్కువ ఖర్చుతో తయారయ్యే జీవాల ఎరువు పెంట ఎరువుకు ఏ మాత్రం తీసిపోదు. పెంట ఎరువు కొరత ఉన్న సమయంలో జీవాల ద్వారా తక్కువ ఖర్చుతో నాణ్యమైన ఎరువు లభిస్తుంది.

**-ఒక్క రోజుకు రూ.2వేలు...**

మూడు రోజుల పాటు వెయ్యి జీవాలు ఉన్న మందను నిలిపితే రూ.2వేలు తీసుకుంటారు. ఒక్కో జీవం ఒక్క రోజులో మల మూత్రాల కరూపంలో సుమారు ఐదు కిలోల నాణ్యమైన ఎరువును పొలంలో వదులుతుంది. వెయ్యి జీవాల మంద ద్వారా రోజుకు ఐదు టన్నుల వరకు ఎరువు లభిస్తుందని రైతులు చెబుతున్నారు. జీవాల మంద ద్వారా నాణ్యమైన సేంద్రియ ఎరువు లభించడమే కాకుండా భూమి గుల్లబారి పైరుకు సూక్ష్మపోషకాలు అందుతాయి. వేసవి దుక్కులు చేసుకోవడానికి ముందుగానే పొలాల్లో మందలు ఏర్పాటు చేసుకుంటే మంచి ఫలితం ఉంటుందని వ్యవసాయ నిపుణులు చెబుతారు.

**ఒక్క రోజుకు రూ.2వేల చొప్పున**

**-జక్కుల శంకరయ్య**

**గొల్లపల్లి మంద యజమాని**

మాది హాజీపూర్ మండలం గొల్లపల్లి గ్రామంలో నలుగురం కలిసి జీవాల మందను మేపుతాం. నా మందలో సుమారు వంద గొర్రెలు ఉన్నాయి. పొలంలో మంద ఉంచితే మూడు రోజులకు రెండు వేల రూపాయలు ఇస్తారు.

**దిగుబడి పెరుగుతుంది.**

**ర్యాకల రాజన్న**

పెంట ఎరువు కొనుగోలు పెద్ద మొత్తంలో ఖర్చు అవుతుంది. గొర్రెల మంద ఎరువు పొలానికి ఎంతో బలం భూసారం పెరగడంతో పాటు పంట ఆ సాగు సమయంలో రసాయనాల వాడకం అంసరం ఉండదు. జీవాలను తోలిన పొలంలో మంచి దిగుబడి వస్తుంది.

# ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రజావాణి

చింతలమానేపల్లి, ప్రభాతవార్త :



**మొదటిపేజి తరువాయి :** కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు. జిల్లాలోని చింతలమానేపల్లి మండలం బాబాపూర్ గిరిజన ఆశ్రమ పాఠశాలలో జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో ప్రజా వాణి, ఫిర్యాదుల ప్రత్యేక విభాగం ఏర్పాటు చేసి ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు. ఎమ్మెల్యే కోనేరు కోనప్ప ప్రత్యేక చొరవతో తీసుకొని ప్రజా వాణి ఏర్పాటుకు కృషిచేశారు. మండలంలోని బాబాపూర్, రణవెల్లి, లంబడిహెట్టి, గంగాపూర్, తదితర గ్రామాల ప్రజలు పాల్గొని 169 దరఖాస్తులు వచ్చినట్లు తహసల్దార్ మస్కూర్ అలీ తెలిపారు. ఎక్కువగా భూ సమస్యలపై వచ్చాయని, భూ విస్తీర్ణంలో హెచ్చు, తగ్గులు, పేరు తప్పుగా పడడం, కొత్త పట్టా పాసు పుస్తకాలు రాకపోవడం, ఆన్‌లైన్‌లో దరఖాస్తులు వచ్చాయన్నారు. వీటిని వెంటనే ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చశామని సమస్యలు పరిష్కారం కోసం కృషిచేస్తున్నామన్నారు. ఎమ్మెల్యే కోనేరు కోనప్ప ఈ కార్యక్రమంలో పాల్గొని సమస్యల పరిష్కారం కోసం కృషిచేయాలని అధికారులను కోరారు. కాగా జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్‌లో ప్రతీ సోమవారం ప్రజా ఫిర్యాదుల కోసం దరఖాస్తులు స్వీకరిస్తుండగా స్వయాన కలెక్టర్ అధికారులతో కలిసి ప్రజల వద్ద నుండి దరఖాస్తులు స్వీకరించి పరిష్కారం కోసం కృషిచేయడంతో ఇక్కడి ప్రజల్లో ఆనందం నెలకొంది. ఇక్కడికి వచ్చిన కలెక్టర్, జేసితో పాటు ఇతర అధికారులకు ఘన స్వాగతం పలికి శాలువాతో సన్మానించారు. ప్రజా వాణికి వచ్చిన ప్రజలకు భోజన సదుపాయం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో జేసి రాజేశం, ఆర్డివో రాజేశ్వర్, ఎంపిపిలు డుబ్బుల నానయ్య, జడ్పిటిసి డుబ్బుల శ్రీదేవి, ఎంపిడిఓ మహేందర్, సర్పంచ్ లక్ష్మి, నాయకులు డుబ్బుల వెంకయ్య, కోటేష్, తదితరులు పాల్గొన్నారు.

# దేశానికి తెలంగాణ రాష్ట్రం రోల్ మోడల్

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :



**మొదటిపేజి తరువాయి :** సమావేశంలో మంత్రి మాట్లాడుతూ తెలంగాణ రాకముందు సాగు, తాగునీళ్లు, కరెంటు లేక గోసపడ్డాం పంటలు పండక, పండించిన పంటలను అమ్ముకోలేక ఎన్నో ఇబ్బందులు పడ్డామని అన్నారు. తెలంగాణ రాష్ట్రం వచ్చాక వ్యవసాయంలో ప్రగతి సాధించామని అన్నారు. ఎండాకాలం వస్తే చేతిపంపులతో ఇబ్బందులు పడేవారు. ఇప్పుడు మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికి పరిశుద్ధమైన నీటిని అందిస్తున్నామని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వంపై బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు దుష్ప్రచారం చేస్తున్నాయని, పార్టీ నాయకులు, కార్యకర్తలు వాటిని తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు.

# రైతులకు టార్పాలిన్ కవర్ల పంపిణీ

పెద్దపల్లి, ప్రభాతవార్త.

అకాల వర్షాల వల్ల రైతులు పండించిన పంటలు తడిసిపోయి ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ అధ్యక్షురాలు జిల్లా కలెక్టర్ డాక్టర్ సంగీత సత్యనారాయణ ఆదేశాల మేరకు పెద్దపల్లి మండలంలోని చందపల్లి గ్రామ చిన్న, సన్నకారు రైతులకు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ పెద్దపల్లి జిల్లా శాఖ ఆధ్వర్యంలో టార్పాలిన్ కవర్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఐఆర్‌సిఎస్ పెద్దపల్లి సెక్రటరీ సాదుల వెంకటేశ్వర్లు, ఈసి మెంబర్స్ రాంచంద్రారెడ్డి, డివిఎస్ మూర్తి ఉన్నారు.

# నోరూరిస్తున్న తాటి ముంజలు

హాజీపూర్, ప్రభాతవార్త

**మొదటిపేజి తరువాయి :** రోడ్లపై విక్రయించే మామిడి, ద్రాక్ష, అరటి, నారింజ, ఆపిల్ ఇలా ఏ పండు తీసుకున్న లభించే స్వచ్ఛమైనవి ముంజలు మాత్రమేనని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

**-అందరికీ ఇష్టమైనవి..**

చిన్నపల్లలు మొదలుకొని వృద్దుల వరకు ముంజలను ఎక్కువగా ఇష్టపడుతారు. మండుటెండలో మంచి నేస్తం..నోట్లో వేసుకోగానే కరిగిపోయే గుజ్జు కొబ్బరి నీటిని మరిపించే తీయదనంగా ఉంటుంది.

**-వేడిని తగ్గిస్తుంది...**

ముంజలు వేసవి దాహన్ని తీర్చడమే కాకుండా శరీర వేడిని తగ్గిస్తాయి. వాతావరణంలో మార్పులకనుణంగా శరీరంలో వచ్చే చర్మ సమస్యల నివారణకు ఔషధంలా పనిచేస్తాయి. విరేచనాల బాధ నుంచి ఉపశమనం కలిగిసానఆయి. అధిక బరువుతో బాధపడే వారు రోజుకు 6ముంజలు తిన్నట్లుయితే ప్రభావం కనిపిస్తుంది.



మధుమేహం, మూత్రపిండాల వ్యాధి గ్రస్తులకు మేలు చేస్తాయని వైద్యులు తెలుపుదున్నారు. అయితే మరీ ఎక్కువగా తీసుకోకూడదని వారు చెబుతూన్నారు.

**-పట్టణాల్లో జోరుగా విక్రయాలు..**

జిల్లాలోని పలు గ్రామల నుంచి గీత కార్మికులే కాకుండా గిరిజనులు తాటి ముంజలు బస్తాల్లో పట్టణాలకు తీసుకెళ్లి అమ్ముతున్నారు. దీంతో వారు ఆర్థికంగా లబ్ధిపొందుతున్నారు.

# తానూర్‌లో రెండవరోజు పల్లె పల్లెకు బీజేపీ కార్యక్రమం

**- రాష్ట్రంలో రాబోయేది బీజేపీ ప్రభుత్వమే : మోహన్‌రావు పటేల్**

ముథోల్, ప్రభాతవార్త :



తానూర్ మండలంలో ముథోల్ నియోజకవర్గ బీజేపీ నాయకులు మోహన్‌రావు పటేల్ ఆధ్వర్యంలో పల్లె పల్లెకు బీజేపీ, గడప గడపకు మోహన్‌రావు పటేల్ కార్యక్రమం కొనసాగుతుంది. శనివారం తానూర్ మండలంలోని తొండాల, జౌల(బి) గ్రామాల్లో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మోహన్‌రావు పటేల్ నాయకులతో కలిసి ఆయా గ్రామాల్లో బీజేపీ జెండాలను ఎగురవేశారు. అనంతరం ఇంటింటికి వెళ్లి ప్రజల సమస్యలు తెలుసుకున్నారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను వివరించారు. ఇంటింటికి కరపత్రాలను పంపిణీ చేశారు. గ్రామ ప్రజలు తమ సమస్యలను మోహన్‌రావు పటేల్‌కు వివరించారు. బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తామని భరోసానిచ్చారు. ఇటీవల కురిసిన అకాల వర్షాలతో నష్టపోయిన రైతులతో మాట్లాడారు. ప్రభుత్వం వెంటనే నష్టపోయిన రైతులను ఆదుకోవాలని కోరారు. తడిసిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో రాబోయేది బీజేపీ ప్రభుత్వమేనని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తాలూకా కన్వీనర్ తాడేవార్ సాయినాథ్, కౌన్సిలర్లు దిలీప్, ముథోల్ మాజీ ఎంపిపి జాదవ్ సుభాష్ పటేల్, మాజీ సింగిల్ విండో చైర్మెన్ డి.శ్రీనివాస్, కమలాకర్, హన్మంత్ పటేల్, మండల బీజేపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బుద్ధపౌర్ణమి వేడుకలు

ముథోల్, ప్రభాతవార్త :



ముథోల్ మండల కేంద్రంతో పాటు మండలంలోని వివిధ గ్రామాల్లో శుక్రవారం రాత్రి బుద్ధ పౌర్ణమి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. నాగార్జున నగర్, బుద్ధ నగర్, నాగసేన్ నగర్, యశ్వంత్ నగర్‌లోని నలంద బుద్ధ విహార్ కమిటి ఆధ్వర్యంలో విశ్వజ్ఞాన సంపన్నుడు గౌతమ బుద్ధుని 2567వ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా గౌతమ బుద్ధుడి చిత్రపటానికి పూలమాలలు వేసి దీపదూప పూజలు చేశారు. ఈ సందర్భంగా నలంద బుద్ధ విహార్ కమిటి సభ్యులు మాట్లాడుతూ శాంతి, అహింస, కరుణ, మైత్రి మార్గం చూపిన బుద్ధుడి బోధనలు అనుసరించాలన్నారు. యువత సన్మార్గంలో నడుచుకున్నప్పుడే వ్యక్తిగతంగా, సామాజికంగా అభివృద్ధి సాధ్యమని వారు పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో బౌద్ధ ఉపాసకులు, నలంద బుద్ధ విహార్ కమిటి సభ్యులు, యువకులు, మహిళలు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

## భారతీయ జనతా పార్టీలో పెరుగుతున్న చేరికలు

సారంగాపూర్, ప్రభాతవార్త :



భారతీయ జనతా పార్టీలోచేరికల పర్వం కొనసాగుతుంది. బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు గొడిసెరా గ్రామానికి చెందిన సూర్య నారాయణ బీజేపీ నేత, మాజీ ఎమ్మెల్యే మహేశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో బీజేపీలో చేరడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కరిపెల విలాస్, నాయకులు అయిండ్ల మధు, దొడ్డికింది ముత్యంరెడ్డి, సత్యం చంద్రకాంత్, సిద్దాపూర్ శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ ప్రమాదాలను నియంత్రించాలి

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :

భద్రతా నియమాలను పాటిస్తూ విద్యుత్ ప్రమాదాలను నియంత్రించాలని మున్సిపల్ చైర్మెన్ ఈశ్వర్ అన్నారు. నిర్మల్ జిల్లా కేంద్రంలోని విద్యుత్‌శాఖ కార్యాలయంలో శనివారం రోజు విద్యుత్ భద్రత వారోత్సవాల పోస్టర్లను ఆయన ఆవిష్కరించారు. అనంతరం ఈశ్వర్ మాట్లాడుతూ ప్రకృతి వైపరీత్యాల కారణంగా తీగలు తెగిపోవడం, స్థంభాలు విరిగిపడిపోవడం వంటి లోపాలు ఏర్పడి ప్రమాదాలు జరిగే అవకాశం ఉంటుందని, వినియోగదారులు భద్రతా ప్రమాణాలు పాటిస్తే వాటిని అరికట్టవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఈ జయవంత్ చౌహాన్, తదితరులు పాల్గొన్నారు.




## మక్కల కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

**- ఎమ్మెల్యే ఆజ్మీర రేఖాశ్యామ్ నాయక్**

పెంబి, ప్రభాతవార్త :



పెంబి మండల కేంద్రంలో తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటుచేసిన మక్కల కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే ఆజ్మీర రేఖాశ్యామ్ నాయక్ హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మొక్కజొన్న రైతులు తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటుచేసిన వ్యక్తి కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని, దళారులని నమ్మి మోసపోవద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి మాజీ చైర్మెన్ పుప్పాల శంకర్, మాజీ ఎంపిటిసి ఆరె రాజేంధర్, విలాస్, గాండ్ల శంకర్, సొన్న రాజేంధర్, కో ఆప్షన్ మెంబర్ మతిన్, సుధాకర్, అశోక్, మండల రైతులు, నాయకులు పాల్గొన్నారు.

## సమ్మెకు సంఘీభావం తెలిపిన బీజేపీ

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :



వీవోఏలను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించాలని బీజేపీ మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు గీతా మూర్తి అన్నారు. నర్సాపూర్(జి) మండల కేంద్రంలో తెలంగాణ ఐకేపీ వీవోఏ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో చేపట్టిన నిరవదిక సమ్మెకు శనివారం రోజు బీజేపీ నాయకులు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేస్తామన్న సీఎం కేసీఆర్ మాట తప్పారని విమర్శించారు. ఐకేపీ వీవోఏలకు కనీస వేతనం రూ.26 వేలు చెల్లించాలని కోరారు. ఉద్యోగులకు న్యాయం జరిగే వరకు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఇందులో మండల అధ్యక్షులు అర్జున్‌సింగ్, జిల్లా కార్యదర్శి రాజేంధర్ తదితరులు ఉన్నారు.

నిర్మల్ వార్త



## ఈశ్వరమ్మ వర్ధంతిన ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :



సాయిరాం భగవాన్ శ్రీ సత్యసాయి దివ్య ఆశీస్సులతో భగవాన్ మాతృమూర్తి ఈశ్వరమ్మ వర్ధంతి సందర్భంగా సత్యసాయి సేవాసమితి ఆధ్వర్యంలో శనివారం రోజు ప్రభుత్వ మెటర్నిటి ఆసుపత్రిలో రోగులకు పంపడ్లు పంపిణీ చేయడం జరిగిందని సంస్థ మహిళా సేవాదళ్ సభ్యులచే మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని తదుపరి నిర్మల్ ఆర్టీసీ బస్టాండ్‌లో ఉన్న చలివేంద్రం నందు దాదాపు 500 మందికి అల్పాహారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎనిమిది మంది మహిళా సేవాదళ్ సభ్యులు, 8 మంది సేవాదళ్ సభ్యులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ పథకాల లబ్ధిదారుల కోటి సెల్ఫీ కార్యక్రమం

నిర్మల్ ప్రతినిధి, ప్రభాతవార్త :



భారతీయ జనతాపార్టీ రాష్ట్ర మహిళా మోర్చా అధ్యక్షురాలు గీతామూర్తి కేంద్ర ప్రభుత్వ మహిళా లబ్ధిదారులతో కోటి సెల్ఫీల కార్యక్రమాన్ని గురువారం రోజు నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్మల్ పట్టణంలోని మహాలక్ష్మి వాడలో, దిలావర్‌పూర్ మండలంలోని దిలావర్‌పూర్ గ్రామంలో లబ్ధిదారులతో, లక్ష్మణచాంద మండలంలోని లక్ష్మణచాంద గ్రామంలో లబ్ధిదారులతో సమావేశం నిర్వహించి కేంద్ర ప్రభుత్వ పథకాలను లబ్ధిదారులకు వివరించడం జరిగింది. అలాగే సెల్ఫీ కార్యక్రమం నిర్వహించి నరేంద్రమోడీ యాప్‌లో అప్‌లోడ్ చేయడం జరిగిందని తెలిపారు.

## బాసర అమ్మవారి ఆలయంలో హైకోర్టు న్యాయమూర్తి పూజలు

ముథోల్, ప్రభాతవార్త :



బాసర శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారిని రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జువ్వాడి శ్రీదేవి శనివారం దర్శించుకున్నారు. వీరికి ఆలయ అర్చకులు, అధికారులు ఆలయ మర్యాదలతో ఘన స్వాగతం పలికారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. తీర్థ ప్రసాదాలు అందజేశారు. అమ్మవారికి శేష వస్త్రాన్ని అందజేశారు. వీరివెంట భైంసా ఇంచార్జి న్యాయమూర్తి తిజిన్ సింగ్, ఏఎస్పీ కాంతిలాల్ సుభాష్ పాటిల్, ఆర్డీవో రవికుమార్, తహసిల్దార్ నారాయణ, ఎస్సైలు, పోలీసులు, ఆలయ సిబ్బంది ఉన్నారు.

# ప్రజల్లో ఆర్థిక సమానత్వం కోసం న్యూ ఇండియా పార్టీ పోరాటం

**-న్యూ ఇండియా పార్టీ జాతీయ అధ్యక్షుడు జేవీ రాజుపటేల్**

బెల్లంపల్లి, ప్రభాతవార్త

దేశంలోని అన్ని వర్గాల ప్రజల్లో ఆర్థిక సమానత్వం కొరకు న్యూ ఇండియా పార్టీ పోరాడుతుందని ఆ పార్టీ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షుడు జెవి రాజు పటేల్ చెప్పారు. శనివారం బెల్లంపల్లి పట్టణంలోని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. దేశానికి స్వాతంత్రం వచ్చి 70 సంవత్సరాలు గడుస్తున్నాయి. పేద ప్రజలు ఆర్థికంగా చితికిపోయి ఉన్నారని ఆయన పేర్కొన్నారు. ప్రజల్లో నేడు కొనుగోలు శక్తి పూర్తిగా నశించిపోయిందని అందుకు పాలకులే ప్రధాన కారణం అన్నారు. వచ్చే ఎన్నికల్లో తమ పార్టీ అన్ని అసెంబ్లీ స్థానాల్లో పోటీ చేస్తుందని ప్రజలు ఆదరించి ఓట్లు వేసిగెలిపించాలని ఆయన కోరారు. తమ పార్టీ ప్రజల్లో ఆర్థిక సమానత్వం సాధించేందుకు, ఈ విషయాన్ని వివరించేందుకు ఆర్థిక స్వేచ్ఛ విజయ సంకల్ప యాత్ర చేపట్టినట్లు ఆయన స్పష్టం చేశారు. రాష్ట్రంలో తమ పార్టీని ప్రజలు ఆదరించి ఓట్లు వేసి గెలిపిస్తే అధికారంలోకి వస్తే ఆధార్ కార్డ్ ఉన్న ప్రతి నెల ఐదు వేల రూపాయలు ఇస్తామని ఆయన తెలిపారు.




రాష్ట్రంలోని ప్రతి వార్డుకు గ్రామపంచాయతీకి ఏడాదిగా 5కోట్ల రూపాయు కేటాయించి అభివృద్ధి పరిశ్రమలు ఏర్పాటు చేసి ఉద్యోగాలు ఇచ్చి ప్రజల ఆర్థిక స్థితిగతులు మెరుగుపరుస్తామని వివరించారు. 75 ఏళ్లుగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలను వంచించే అధికారంలోకి వస్తుఆన్నయని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో న్యూ ఇండియా పార్టీ జాతీయ ఉపాధ్యక్షులు జనగామ లక్ష్మీనారాయణ, వేముల అశోక్, ఎం. గోపాల్, జాతీయ కార్యవర్గ సభ్యురాలు భబిత సోని, తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ జనగామ తిరుపతి, మహారాష్ట్ర ఇంచార్జి ముల్కల తిరుపతి, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షుడు పిట్టల ఈశ్వర్, నాయకులు కొంకల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# వేసవి క్రీడ శిక్షణ శిబిరాన్ని ప్రారంభించిన జియం. జి.మోహన్ రెడ్డి

మందమర్రి, ప్రభాతవార్త



శనివారం మందమర్రి సింగరేణి హైస్కూల్ గ్రౌండ్‌లో వేసవి శిక్షణ శిబిరాన్ని ప్రారంభించిన మందమర్రి జియం. మోహన్ రెడ్డి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సింగరేణి సంస్థ ప్రతి ఏటా వేసవి కాలంలో అన్ని ఏరియాలలో వేసవి శిక్షణ శిబిరాలను నిర్వహిస్తుందని, అందులో భాగంగానే ఈ సంవత్సరం మన మందమర్రి ఏరియాలో మందమర్రి, బెల్లంపల్లి, రామకృష్ణాపూర్ ఏరియాలలో ఫుట్‌బాల్, వాలీబాల్, అథ్లెటిక్స్, క్రీడలలో నిష్ణాతులైన కోచ్‌లను నియమించి శిక్షణ ఇప్పిస్తున్నామని అన్నారు. విద్యార్థులు చదువుతోపాటు క్రీడలలో కూడా నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలని, క్రీడల ద్వారా మానసిక ఉల్లాసమే కాకుండా శారీరక దృఢత్వానికి కూడా క్రీడలు ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు. సింగరేణి సంస్థ ప్రతి ఏటా నిర్వహిస్తున్న ఈ వేసవి శిక్షణ శిబిరాన్ని మందమర్రి పట్టణ చుట్టుప్రక్కల గ్రామల విద్యార్థిని, విద్యార్థులు, యువకులు ఈ శిక్షణ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం గత ఏడాది బెల్లంపల్లి ఏఎంసి గ్రౌండ్లో సమ్మర్ కోచింగ్ క్యాంపులో శిక్షణ తీసుకున్న క్రీడాకారులు అస్సాం, సిద్దిపేటలో నిర్వహించిన ఫుట్‌బాల్ టోర్నమెంట్‌లో బహుమతులు సాధించిన క్రీడాకారలకు మెడల్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో టిబిజికెఎస్ అధ్యక్షులు మేడిపల్లి సంపత్, ఏఐటియూసి బ్రాంచ్ సెక్రటరీ సలేంద్ర సత్యనారాయణ, పర్సనల్ మేనేజర్ శ్యాంసుందర్, స్పోర్ట్స్ ఆనర్ సెక్రటరీ ఆసిఫ్, స్పోర్ట్స్ కోఆర్డినేటర్ చిన్నయ్య, గ్రౌండ్ ఇంచార్జ్ తిరుపతి, క్రీడాకారులు యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

# నర్సరీలో మొక్కలకు ప్రతిరోజు నీరు అందించాలి

**-డిపిఓ వెంకటేశ్వర రావు**

జన్నారం, ప్రభాతవార్త



మండలంలోని పోనకల్ గ్రామంలోని నర్సరీని జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర రావు శనివారం రోజున సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మొక్కలకు ప్రతి రోజు ఉదయం సాయంత్రం నీరు అందించాలని,కలుపు మొక్కలు లేకుండా చూసుకోవాలని పంచాయతీ కార్యదర్శి, ఫీల్డ్ అసిస్టెంట్‌లను ఆదేశించారు. అనంతరం పల్లె ప్రకృతి వనం, నర్సరీ, స్మశాన వాటిక, సెగ్రిగేషన్‌షెడ్‌లను సందర్శించి, పల్లె ప్రకృతి వనం, నర్సరీలోని మొక్కలకు ప్రతి రోజు నీళ్ళు పోయించాలని, స్మశాన వాటిక పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, సెగ్రిగేషన్ షెడ్‌లోని కంపోస్ట్ పిట్‌లో కంపోస్ట్ ఎరువును తయారి విధానమును పరిశీలించి, సరియైన పద్దతిలో తయారు చేసిన కంపోసన్ట ఎరువును నర్సరీ, పల్లె ప్రకృతి వనంలోని మొక్కలను వినియోగించాలని పంచాయితీ కార్యదర్శి తగు సూచనలు చేశారు. పారిశుద్ధ్య కార్యక్రమాలను పరిశీలించి, ప్రతి రోజు రహదారులు, మురుగు కాలువలను శుభ్రం చేయుట, గ్రామ పంచాయతీ ట్రాక్టర్ ద్వారా ఇంటింటికి చెత్త సేకరణ వంటి పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. పగలు వీధి దాపాలు వెలగకుండా చూడాలని సూచించారు. గ్రామ పంచాయతీ రికార్డులు తనిఖీ చేశారు. తదనంతరం మొదటిసారి గ్రామ పంచాయతీకి విచ్చేసిన జిల్లా పంచాయతీ అధికారిని గ్రామ పాలక వర్గం శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో పోనకల్ సర్పంచ్ జక్కు భూమేష్, ఎంపిడివో అరుణ రాణి, ఎంపీ ఓ. రమేష్, పంచాయతీ కార్యదర్శి ఆర్.రాహుల్, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శివ కళ్యాణ మహోత్సవం

కాల్వశ్రీరాంపూర్,ప్రభాతవార్త :

కాల్వశ్రీరాంపూర్ మండలంలోని పందిళ్ళ శ్రీ సాంబమూర్తి శివ పంచాయతన ఆలయంలో 33వ వార్షికోత్సవ సందర్భంగా శనివారం శివపార్వతుల కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా కన్నుల పండుగగా జరిగింది. అర్చక పూజారి సాంబయ్య కళ్యాణ తంతు జరిపించారు. అభిషేకాలు అర్చనలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహిళలు కళ్యాణ మహోత్సవంలో మంగళ హారతులు పాడారు. స్వామివార్లకు ఒడిబియ్యం సారే చీర కట్నకానుకలు సమర్పించారు. నిర్వాహకులు భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. వివిధ గ్రామాల నుండి వచ్చిన భక్తులకు అర్చకులు తీర్థ ప్రసాదాలు అందించి ఆశీర్వదించారు. వధువు తరపున,రావి కోటేశ్వర్,వరుని తరపున గుల్బం శ్రీనివాస్ దంపతులు వ్యవహరించారు. పట్టు వస్త్రాలు,పుస్తె, మట్టలు,ఈ కార్యక్ర మంలో సర్పంచ్ దాసరి లావణ్య, ఎంపీటీసీ రావి సదానందం,ఉపసర్పంచ్ ఇల్లందుల రమేష్, నాయ కులు అయిత మధుసూదన్,గులుబం భూమయ్య, రాధా కిషన్,మునీందర్,రావి రాజేశ్వర్, లింగం,సతీష్,కుమార్,డి రాజయ్య, గ్రామస్థులు, వివిధ గ్రామాల భక్తులు,మహిళలు పాల్గొన్నారు.



మంచిర్యాల వార్త

# రాబోయే ఎలక్షన్ల కోసం కొత్త పద్దతులను అవలంభిస్తున్న వివిధ రాజకీయ పార్టీలు

మందమర్రి, ప్రభాతవార్త



మందమర్రి మండలంలోని వివిధ గ్రామాల్లో, పట్టణాలలో వివిధ రాజకీయ పార్టీలకు చెందిన కార్యకర్తలు వారి యొక్క రాజకీయ పార్టీలు చేసిన అభివృద్ధి పనులను ఇప్పటి నుంచే ప్రజలకు తెలియజేస్తూ ప్రచార కార్యక్రమాన్ని మొదలు పెట్టడం జరిగింది. ఇందులో భాగంగా కొన్ని వార్డులలో రాజకీయ పార్టీలకు చెందిన కార్యకర్తలు ప్రజల ఫోన్ నెంబర్లను తీసుకుంటున్నారని ఫోన్ నెంబర్లు ఇవ్వడం ద్వారా మాకు ఎలాంటి సమస్య ఏర్పడుతుందో అని ప్రజలు చర్చించుకుంటున్నారు. అసలే సైబర్ నేరాలు పెరుగుతున్న ఈ సమయంలో అంతగా చదువుకొని ప్రజల నుంచి ఫోన్ నెంబర్ సేకరించడం ఏమిటని మరి కొంతమంది అంటున్నారు. ప్రచారాన్ని ప్రజల వద్దకు నేరుగా వెళ్లి చేయాలి కానీ ఫోన్ల ద్వారా చేసేదేముంటుందని మరి కొంతమంది అంటున్నారు.

# వినూత్న రీతిలో గౌడన్నల సంబురాలు

నెల్లికుదురు, మే 6,ప్రభాతవార్త



తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ గౌడన్నలకు బీమా కల్పించడంపై మండలంలోని వావిలాల గ్రామానికి చెందిన గౌడ్‌లు గౌడసంఘం ఆధ్వర్యంలో వినూత్న రీతిలో పలువురు తాటిచెట్టు ఎక్కి ముఖ్యమంత్రి కేసిఆర్, మంత్రి కేటిఆర్,ఎమ్మెల్యే శంకర్ నాయక్ చిత్ర పటానికి పాలాభీషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బొల్లెపల్లి శ్రీనివాస్, గౌడ సంఘం అధ్యక్షులు నాళం వీరన్న, బైరి కొంరయ్య, దొమ్మటి బిక్షపతి,దేశగాని రవి,బాలగాని శ్రీనివాస్,ఎల్లయ్య, మార్క బిక్షం, మద్దెల వినోద్,నలమాస రమేష్,ఉప్పలయ్య,మద్దెల లక్ష్మీనారాయణ,బొల్లెపల్లి శంకర్, గుండగాని సాంబయ్య, బైరి వెంకటేష్‌లతోపాటు పలువురు బిఆర్ఎస్ నాయకులు,యువకులు తదితరులు పాల్గొన్నారు.

# పెన్షనర్ల సమస్యలు పరిష్కరించాలి

కోరుట్ల, ప్రభాతవార్త



తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు హరి అశోక్‌కుమార్ ఆదేశాల మేరకు కోరుట్ల సబ్ ట్రెజరీ అధికారి లావణ్యకు పెన్షనర్స్ సమస్యల పరిష్కారం కోసం కోరుట్ల శాఖ పెన్షనర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు పబ్బ శివానందం ఆధ్వర్యంలో వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ సమస్యలను ట్రెజరీ అధికారికి వివరించి రాష్ట్ర ట్రెజరీ డైరెక్టర్‌కు పరిష్కారం కోసం పంపాలని కోరామన్నారు. రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ పెన్షనర్స్ ప్రయోజనాలకు వ్యతిరేకంగా ప్రతి నెలా పెన్షనర్స్ నుండి ఆదాయపన్ను పెన్షన్ నుండి మినహాయింపు చేయాలని రాష్ట్ర ట్రెజరీడైరెక్టర్‌ను కోరడం శోచనీయమన్నారు. ఈ కార్యక్రమంలో పెన్షనర్ ్స అసోసియేషన్ అధ్యక్షుడు పబ్బా శివానందం, కార్యదర్శి గంటేడి రాజ్‌కుమార్, ఉపాధ్యక్షుడు ఎండి.సైఫొద్దీన్, కోశాధికారి లక్ష్మీనారాయణ, చిలుక గంగారాం, పెన్షనర్స్ ప్రతినిధులు పాల్గొన్నారు.

# బతుమ్మ ఆడి నిరసన తెలిపిన ఐకేపీ వీఓఏలు

కాగజ్‌నగర్ రూరల్, ప్రభాతవార్త :



కాగజ్‌నగర్ పట్టణంలో ఐకేపి కార్యాలయం ఎదుట తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ చేపట్టిన నిరవధిక సమ్మె కొనసాగుతుంది. ఈ సమ్మె శనివారం నాటికి 20వ రోజుకు చేరుకుంది. నిరసన కార్యక్రమంలో భాగంగా ఐకేపి వీఓఏలు బతుకమ్మ పేర్చి బతుకమ్మ పాటలు పాడి తన నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సీఐటియూ జిల్లా ఉపాధ్యాక్షులు ముంజం ఆనంద్ మాట్లాడుతూ పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కనీస వేతనం రూ. 26 వేలు, పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యాలు కల్పిస్తూ ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించి 10 లక్షల సాదారణ భీమా, ఆరోగ్య భీమా చెల్లించాలని అలాగే వీఓఏలతో ఆన్‌లైన్ పనులు చేయించకూడదనని అన్నారు. వీఓఏలపైన మహిళా సంగాల ఒత్తిడి ఎక్కువగా ఉన్నందున ఎస్‌హెచ్‌సి, వీఓ లైఫ్ మీటింగ్‌లు రద్దు చేయాలని, అర్హులైన వీఓఏలను సీసీలుగా ప్రమోషన్ ఇవ్వడంతో పాటు తదితర సమస్యలు పరిష్కరించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో లత, వనతి, నికిత, అంకన్న, కళ్యాణి, రజిత, రాజ్యలక్ష్మి, సౌందర్య, మమత, కళ్యాణి, అంజలి, శ్రీనివాస్, పెంటన్న, గణేష్, రాంచందర్, తరుతపి చిన్నన్న, మోహన్, భీమ్‌రావు, శంకర్, శ్రీనివాస్‌గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# వరి కొనుగోలు కేంద్రం ప్రారంభం

సిర్పూర్ (టి), ప్రభాతవార్త :

మండల కేంద్రంలోని సహకార సంఘ కార్యాలయంలో వరి కొనుగోలు కేంద్రంను ఫాక్స్ చైర్మన్ మానేపల్లి బాపు ప్రారంభించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అండగా నిలువస్తుందని పేర్కొన్నారు. రైతులు దళారులను నమ్మి మోసపోకుండా సొసైటి ఆధ్వర్యంలో ప్రారంభించిన రైతు కొనుగోలు కేంద్రం ఉపయోగించుకోవాలని సూచించారు. ఎంపిటిసి సోయల్ మాట్లాడుతూ అకాల వర్షాలకు ధాన్యం తేమ శాతం ఎక్కువ ఉన్నా కూడా, రైతులకు నష్టం పోకుండా చూడాలని తడిసిన ధానాన్ని రపభుత్వం ప్రకటించిన ధరకే కొనుగోలు చేయాలని నష్టపోయిన రైతులను ఆదుకోవాలని ప్రభుత్వానికి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో (పిఏసీఎస్) చైర్మన్ మానేపల్లి బాపు, ఏవో మధులత, ఏఈఓ శ్రీనివాస్, సీఈఓ రాజేష్, డైరెక్టర్ నేరెళ్ల అశోక్, అంజనబాయి, కో ఆప్షన్ మెంబర్ కిజర్ హుస్సేన్, ఎంపిటిసి సోయల్ హైమద్, సర్పంచ్‌లు యాదగిరి బ్రహ్మయ్య, ప్రభాకర్, తోట మహేష్, అఖిల్, రాజు, ముఖ్య నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



# పురుగుల మందు తాగి ఒకరి ఆత్మహత్య

జైనూర్, ప్రభాతవార్త :

మండలంలోని శివనూర్ గ్రామానికి చెందిన చౌహన్ మోహన్ (40) అనే గిరిజనుడు పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడని జైనూర్ ఎస్ఐ మధుకర్ తెలిపారు. మృతుని తండ్రి గాంబీర్ ఫిర్యాదు వివరాలు ప్రకారంగా మృతుడు గత కొద్ది రోజులుగా మద్యానికి బానిసై ఎలాంటి పనులు చేయడం లేదని అతని మందలించడంతో మనస్థాపానికి గురై ఇంట్లో ఎవరు లేని సమయంలో ఈనెల 3న తన ఇంట్లో గుర్తు తెలియని పురుగుల మందు తాగి పడిపోగా అతనిని జైనూర్, ఉట్నూర్ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్సలు చేయించి వైద్యాధికారుల సూచనల మేరకు ఆదిలాబాద్ రిమ్స్ ఆసుపత్రికి తరలించగా అక్కడ చికిత్స పొందుతూ శనివారం తెల్లవారుజామున మృతిచెందాడని తెలిపారు. మృతుడి తండ్రి గంభీర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు మధుకర్ తెలిపారు.

# జర్నలిస్టుల సమస్యలు పరిష్కారం అయ్యేవరకు ఉద్యమం ఆపేది లేదు

**-టీడబ్ల్యూజేఎఫ్ ఆద్వర్యంలో రిలే దీక్ష**

ఆసిఫాబాద్ రూరల్, ప్రభాతవార్త :



వర్కింగ్ జర్నలిస్టులకు ఇండ్లు, ఇళ్ల స్థలాలు మంజూరు చేసే వరకు పోరాటం ఆపేది లేదని టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు గణపురం మహేష్, రాజశేఖర్‌లు పేర్కొన్నారు. శనివారం జిల్లా కేంద్రంలో కలెక్టరేట్ కార్యాలయం ఎదుట ఇండ్లు ఇళ్ల స్థలాల కోసం నిర్వహించిన రిలే నిరాహార దీక్ష జాతీయ కౌన్సిల్ సభ్యులు సురేందర్‌రావు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు సతీష్‌ల ఆధ్వర్యంలో చేపట్టి అనంతరం కలెక్టరేట్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం గతంలో ఇచ్చిన హామీ నెరవేర్చాలనే డిమాండ్‌తో వివిధ రకాల నిరసనలు తెలిపామన్నారు. గతంలో జర్నలిస్టుల సంతకాల సకరణతో పాటు ప్రజా ప్రతినిధులకు వినతిపత్రాలు ఇచ్చామన్నారు. ప్రభుత్వం నుండి స్పందన లేకపోవడంతో రిలే దీక్ష చేపట్టినలున వివరించారు. జర్నలిస్టుల సమస్యలు పరిష్కారంతో పాటు ప్రతి ఒక్కరికి ఇళ్ల స్థలాలు ఇండ్లు మంజూరు అయ్యే వరకు పోరాటం ఆపేది లేదని హెచ్చరించారు. ఎన్నో కష్టనష్టాలకోర్చి జర్నలిస్టులు పనిచేస్తున్నారని ప్రభుత్వం గుర్తించి సమస్యలు పరిష్కరించాలని, ప్రతీ జర్నలిస్టులకు అక్రిడేషన్ కార్డు ఇవ్వడంతో పాటు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని కోరారు. గృహలక్ష్మి పథకంలో జర్నలిస్టులకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. జర్నలిస్టు బంధు ఏర్పాటు చేయాలన్నారు. టీడబ్ల్యూజేఎఫ్ ఆధ్వర్యంలో చేపట్టిన రిలే దీక్షలకు టీడబ్ల్యూజే ఐజేయూ నాయకులు వేణుగోపాల్, అడప సతీష్, బిక్కాజి, ఆసిఫాబాద్ ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు చిప్ప సురేష్, సభ్యులు శ్రీనివాస్, సతీష్, రమేష్, సంతోష్‌లు, పంచాయతీ సెక్రెటరి సంఘం జిల్లా అధ్యక్షుడు కృష్ణ మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడబ్ల్యూజేఎఫ్ నాయకులు కృష్ణమోహన్ గౌడ్, మార్క విష్ణుగౌడ్, ఎం. రవి, బాలాజీ, జయంత్, ధనుంజయ్, ప్రకాష్, జానకిరామ్, నాగేందర్, దుర్గం రవీందర్, రాజేష్, భీమ్‌రావు, లింగయ్య, శ్రీనివాస్ పాల్గొన్నారు

# బస్తీ దవాఖానకు ప్రభుత్వ స్థలం కేటాయింపు

తొర్రూరు రూరల్, మే 6, ప్రభాతవార్త

మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు పట్టణంలోని బస్తీదవాఖాన నిర్మాణం కోసం రెండుచోట్ల ప్రభుత్వ భూమిని కేటాయించినట్లు తహశీల్దారు నాగేంద్రప్రసాద్ తెలిపారు. శనివారం డిప్యూటి డియంహెచ్‌వో మురళీధర్‌కు సంబందిత భూమి పత్రాన్ని అందజేశారు. పట్టణంలోని రెండు బస్సులు బస్తీ దవాఖానాల ఏర్పాటు నిమిత్తం చెరువు శివారులో 5వందల గజాలు, ఎస్‌బిఐ బ్యాంకు వెనుకాల 400గజాలు కేటాయించినట్లు తెలిపారు. బస్తీ దవాఖాన ఏర్పాటుతో పట్టణ ప్రజలకు మెరుగైన వైద్యం అందుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మంగళంపల్లి రాంచంద్రయ్య, సురేందర్‌రెడ్డి, కమీషనర్ సింగారపు కుమార్, బిఆర్‌ఎస్ నాయకులు దొంగరి శంకర్, బిజ్జల అనిల్ పాల్గొన్నారు.



**కుమురంభీం ఆసిఫాబాద్ వార్త**

# ఓటరు జాబితాలో తప్పులు లేకుండా చూడాలి

ఆసిఫాబాద్ రూరల్, ప్రభాతవార్త :



ఓటరు జాబితాలో తప్పులు లేకుండా చూడాలని ఆసిఫాబాద్ తహసీల్దార్ రామ్మోహన్ రావు సూచించారు. శనివారం పట్టణంలోని స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో వివిధ పార్టీ ప్రజా ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 18 ఏళ్ల నిండిన ప్రతీ ఓటరు తమ ఓటర్ జాబితాలో నమోదు చేసుకొనుటకు ఫామ్ 6ఏను అందించాలన్నారు. గతంలో మృతిచెందిన, శాశ్వతంగా వెళ్లిన ఓటర్లను, డబుల్ ఓటర్లను గుర్తించి వారిని తొలగించినట్లు పేర్కొన్నారు. అట్టి చివరి జాబితాను వారికి అందజేసి ఏమైనా అభ్యంతరాలు ఉంటే తెలియజేయాలని కోరారు. ఈ సమావేశంలో ఎలక్షన్ డిప్యూటీ తహసీల్దార్ రామ్‌లాల్, ఆర్ఐ రాజేష్, పలు పార్టీ ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# వరి కొనుగోలు కేంద్రం ప్రారంభం

దహెగాం, ప్రభాతవార్త :

మండలంలోని ఒడ్డుగూడ, గిరవెల్లి, చంద్రపల్లి గ్రామాల్లో శనివారం దహెగాం జడ్పిటిసి శ్రీరామరావు ప్రారంభించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అండగా నిలుస్తుందని పేర్కొన్నారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన కేంద్రాలలో వరిని అమ్మాలని సూచించారు. అకాల వర్షాలకు ధాన్యం తేమ శాతం ఎక్కువగా ఉన్న రైతులు నష్టపోకుండా చూడాలని రైతులను ప్రభుత్వం ఆదుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈఓలు సుష్మిత, దీపక్, రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షులు కంభగోని సంతోష్‌గౌడ్, వైస్ ఎంపీపీ చౌదరి సురేష్, సొసైటి చైర్మన్ తిరుపతిగౌడ్, సొసైటి వైస్ చైర్మన్ ధనుంయ, సొసైటి సీఈఓ బక్కయ్య సర్పంచ్ అమృత-రాజన్న, నాయకులు భీమన్న, రమేష్, రైతులు పాల్గొన్నారు.

# విద్యుత్ ప్రమాదాలను అరికట్టాలి

ఆసిఫాబాద్ రూరల్, ప్రభాతవార్త :



విద్యుత్ ప్రమాదాలను అరికట్టేందుకు ప్రతి ఒక్కరు కృషిచేయాలని ఆ శాఖ డివిజన్ ఇంజనీర్ ప్రసాద్ పేర్కొన్నారు. శనివారం ఆసిఫాబాద్ మండలంలోని బూరుగూడ విద్యుత్ సబ్ స్టేషన్ ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాట్లాడుతూ విద్యుత్ వినియోగదారులు తగు బాధ్యతలు పాటిస్తేనే ప్రమాదాలను నివారణ సాధ్యమవుతుందని అన్నారు. కార్మికులు భద్రత సూత్రాలు పాటిస్తూ పనిచేయాలని, ఎర్త్ రాళ్ల తప్పనిసరిగా వాడాలని సూచించారు. ఎక్కడైనా కరెంటు వైర్లు తెగిన వెంటనే సంబంధిత సిబ్బందికి తెలియజేయాలని తెలిపారు. అనంతరం ప్రమాదాలు జరగకుండా తీసుకోవాల్సి న జాగ్రత్తలపై వాల్ పోస్టర్లు ఆవిష్కరించారు. ఈ సమావేశంలో ఏఈ రవీందర్, ఎన్ఎల్ఐ విలాస్, ఎల్ఐ శ్రీనివాస్, ఎల్ఎం సురేష్, జెఎల్ఎంఎస్ రాహుల్, రాజేందర్, సతీష్ పాల్గొన్నారు.

# సిఐటియు ఆద్వర్యంలో తహసీల్దార్‌కు వినతిపత్రం

రామగిరి - ప్రభాతవార్త

ఐకెపి వివోఏలుచేస్తున్న నిరవధిక సమ్మెకు ప్రభుత్వం స్పందించి వెంటనే వారి సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సిఐటియు ఆద్వర్యంలో శనివారం తాహసీల్దార్‌కు, ఎంపిడివో వినతిపత్రం అందించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ పెరుగుతున్న నిత్యవసరాల దృష్ట్యా చాలీచాలని జీతాలతో సతమతమవుతున్నామని తమ న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని వారు కోరారు.

# పెండింగ్ బకాయిలను ఇచ్చి ప్రతి నెల ఒకటవ తేదీన జీతాలు చెల్లించాలి

**- బీజేపీ నాయకులు నల్ల రత్నాకర్‌రెడ్డి**

ఆదిలాబాద్, ప్రభాతవార్త:



ప్రభుత్వం వెంటనే ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్‌లకు రావాల్సిన పెండింగ్ బకాయిలను చెల్లించి ప్రతి నెల మొదటి తేదీన జీతాలు ఇవ్వాలని బీజేపీ రిటైర్డ్ ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ల ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షులు నల్ల రత్నాకర్‌రెడ్డి ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇటీవల టీచర్లకు బదిలీలు పదోన్నతుల చేపడతామని ప్రక్రియను ప్రారంభించిన ప్రభుత్వం వివిధ కారణాల వల్ల మధ్యలోనే ఆపివేసిందన్నారు. బదిలీలు పదోన్నతులు చేపట్టడానికి అడ్డంకిగా ఉన్నటువంటి సమస్యలను పరిష్కరించి ప్రభుత్వం ఈ వేసవిలోనే ప్రక్రియను చేపట్టాలన్నారు. రాబోయే విద్యా సంవత్సరంలో విద్యార్థులకు ఉపాధ్యాయులు కనీస మౌలిక వసతుల కొరత లేకుండా నాణ్యమైన విద్య ప్రతి పాఠశాలలో ఉండాలంటే ప్రభుత్వం ముందు చూపుతో మరింత చొరవ చూపాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేత

జైనథ్, ప్రభాతవార్త:



మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ పరిధిలో సీఎం సహాయ నిధి చెక్కులను గ్రామ సర్పంచ్ దుమాల దేవన్న శనివారం ఇద్దరు లబ్ధిదారులకు రూ. 1లక్ష17వేల రూపాయల చెక్కులను పంపిణీ చేశారు. నారకట్ల నారాయణ 57000, ఎస్కె ఇక్బాల్ రూ. 60వేల చెక్కును జైనథ్ గ్రామ సర్పంచ్ అందించడం జరిగింది. ఈకార్యక్రమంలో పీఏసీఎస్ డైరెక్టర్ ఆడెల్లు, దేవాదాయ శాఖ మాజీ చైర్మన్ పి వెంకట్‌రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ మండలజనరల్ సెక్రటరీ పి. గణేష్ యాదవ్, ఎంపీటీసీ లస్మన్నయాదవ్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు శ్రీకాంత్, రాములు, లస్మన్న, రూపేష్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం లబ్ధిదారులకు సీఎం కేసీఆర్‌కి, ఎమ్మెల్యే జోగురామన్నకు ధన్య వాదాలు తెలిపారు.

## ఘనంగా వివాహ వార్షికోత్సవ వేడుకలు

ఉట్నూర్,ప్రభాతవార్త:



మండలంలోని లక్కారం మాజీ సర్పంచ్ బీఆర్ఎస్ జిల్లా నాయకులు ఆదివాసీ ఆణిముత్యాలు నిరంతరం ప్రజల్లో ఉంటూ ప్రజా శ్రేయస్సుకై పరితపించే పోరాట యోధులు ఆదర్శ దంపతులు మర్సుకోల తిరుపతి-సరస్వల 27 సంవత్సరాలు పూర్తి చేసుకొని 28వ వసంతంలోకి అడుగు పెడుతున్న శుభ సందర్భంగా వారి వివాహ వార్షికోత్సవ వేడుకలు శననివారం లక్కారంలోని వారి స్వగృహంలో ఘణంగా జరిగాయి. ఈ వివాహ వేడుకకు ఆదిలాబాద్ జడ్పీ చైర్మన్ రాథోడ్ జనార్ధన్, తెలంగాణ రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యురాలు శ్రీ కుమ్ర ఈశ్వరిబాయి హాజరై కేక్ కట్ చేసి దంపతులను శాలువాతో సన్మానించారు. ఈకార్యక్రమంలో దుర్గం ట్రస్ట్ చైర్మన్ దుర్గం శేఖర్, ఉపాధ్యాయ సంఘం నేత అనిల్ రాథోడ్, ఆసిఫాబాద్ ఎంఈఓ ఆడే ప్రకాష్, స్థానిక ఉట్నూర్ వైట్ యూత్ సభ్యులు సాజిద్‌సిద్దికి, అజయ్, లక్ష్మణ్ పాల్గొన్నారు.

## ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణపై మాయావతి పార్టీ వైఖరిని స్పష్టం చేయాలి

కాల్వశ్రీరాంపూర్,ప్రభాతవార్త :



ఎస్సీ వర్గాకరణపై బిఎస్‌పి అధినేత్రి మాయావతి పార్టీ వైఖరిని స్పష్టం చేయాలని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు అంబాల రాజేందర్ మాదిగ అన్నారు. ఆయన శనివారం ఎమ్మార్పీఎస్ నాయకు లతో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలని గత 29 సంవత్సరాలుగా మందకృష్ణ మాదిగ నాయకత్వంలో కర్ణాటక, తమిళనాడు, పాండిచ్చేరి మహా రాష్ట్ర, ఢిల్లీ, రాజస్తాన్‌తో పాటుగా ప్రధానంగా తెలుగు రాష్ట్రాలైన అంధ్రప్రదేశ్ తెలంగాణల్లో రాష్ట్ర ప్రభుత్వాలు అనుకూలంగా ఉంటూనే చట్టసభల్లో తీర్మానాలు చేస్తున్న ఈ సమయంలో తెలుగు రాష్ట్రాల పర్యాటనలో భాగంగా ఈ నెల 7న హైదరాబాద్‌కు రాబోతున్న బిఎస్పీ అధినేత్రి మాయావతి. జనాభా ఎంతో వారికంత భాగస్వామ్యం అని సామాజిక న్యాయానికి కట్టుబడిన పెద్దలు బహుజన సమాజ్ పార్టీ (బిఎస్పీ) వ్యవస్థాపకులు శ్రీ కాన్షీరాం ఆశయాలనికి అనుగుణంగా ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణపై బిఎస్పీ నిర్ణయం ఎంటో తెలుగు రాష్ట్రాల మాదిగ, మాదిగ ఉపకులాలకు స్పష్టం చేయాలని గుర్తు చేస్తున్నాం. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు అజయ్, సందీప్, సాగర్, తదితరులు ఉన్నారు.

## గోదావరిఖనిలో మంత్రి కెటిఆర్ బహిరంగ సభను జయప్రదం చేయండి

**- బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్**

గోదావరిఖని, ప్రభాతవార్త.



రామగుండం నియోజక వర్గంలో ఈ నెల 8న మంత్రి కెటిఆర్ పర్యటన నేపథ్యంలో, గోదావరిఖనిలోని జవహార్ లాల్ నెహ్రూ స్టేడియంలో రామగుండం నవ నిర్మాణ సభ పేరిట ఏర్పాటు చేసే బహిరంగ సభను జయప్రదం చేయాలని బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ పిలుపునిచ్చారు. శనివారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రామగుండం పర్యటనలో భాగంగా మంత్రి కెటిఆర్ ఇండస్ట్రీయల్ పార్కు, ఐటి పార్కులకు శంకుస్థాపన చేసార్తరని, పోలీస్ కమీషనర్ నూతన భవనం ప్రారంభించి, మున్సిపల్ కార్యాలయం ఆవరణలో ఫైలాన్ ఆవిష్కరణ చేస్తారని తెలిపారు. అనంతరం జవహార్ లాల్ నెహ్రూ స్టేడియంలో మధ్యాహ్నం 3గంటలకు బహిరంగ సభ ఏర్పాటు చేస్తారని తెలిపారు. బహిరంగ సభకు అధిక సంఖ్యలోపాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్, డిప్యూటీ మేయర్ నడిపల్లి అభిషేక్ రావు, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మూల విజయారెడ్డి, జడ్పిటిసి ఆముల నారాయణ, నాయకులు పిటి. స్వామి, తోడేటి శంకర్ గౌడ్, దీటి బాలరాజు, నడిపల్లి మురళీధర్ రావు, మాదాసు రామ్మూర్తి, పర్లపల్లి రవి, జెవి రాజు, నారాయణదాసు మారుతి, ఇంజపురి నవీన్, తిరుపతి నాయక్, కార్పొరేటర్లు, నాయకులు పాల్గొన్నారు.

## హమాలీలకు ఓఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణీ

ఎలిగేడు,ప్రభాతవార్త :



ఎలిగేడు మండలం దూలికట్ట గ్రామంలోని వరికోనుగోలు కేంద్రాలను శనివారం సర్పంచ్ గొల్లె కావేరి భూమేష్‌లు పరిశీలించి ఎండలు ఎక్కువ ఉండడంల వల్ల హమాలీలకు వడదెబ్బ తగిలి ప్రమాదం ఉన్నందున వైద్యసిబ్బందితో మాట్లాడి ఓఆర్ఎస్ ప్యాకెట్లు, టాబ్లెట్లను అందించారు.

ఆదిలాబాద్ వార్త
మంచిర్యాల, కుమురంభీం ఆసిఫాబాద్, నిర్మల్

## ఎస్సై జి. అప్పారావుకు ఘన సన్మానం

ఆదిలాబాద్, ప్రభాతవార్త:



తలమడుగు మండల కేంద్రంలో ఎస్సై జి. అప్పారావు నూతనంగా బాధ్యతలు స్వీకరించారు. ఈసందర్భంగా శనివారం తలమడుగు మాల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఎస్సైను మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం శాలువాతో సన్మానించారు. ఈకార్యక్రమంలో అధ్యక్షులు గడుగు పొచ్చన్న, ప్రధాన కార్యదర్శి భోజనపెల్లి నర్సిములు, ఉపాధ్యక్షులు నిమ్మల గజానన్, అసోసియేషన్ అధ్యక్షులు కూనమళ్ల సత్యనారాయణ, కార్యదర్శి బొండ్ల రమేశ్, నారాయణ, తలమడుగు ఎంపీటీసీ చంటి మేకల అమరేందర్‌లు పాల్గొన్నారు.

## వేసవి సాఫ్ట్ బాల్ శిక్షణ శిబిరం

నేరడిగొండ, ప్రభాతవార్త:



మండల కేంద్రంలోని గుత్పాల గ్రామంలో వేసవి సాఫ్ట్‌బాల్ శిక్షణ శిబిరాన్ని స్థానిక ఎస్సై జి. సాయన్న ప్రారంభించారు. ఈసందర్భంగా ఎస్సై మాట్లాడారు. క్రీడల పట్ల ఎన్నో ఉద్యోగ అవకాశాలను పొందవచ్చని, శారీరకంగా, మానసికంగా ఉంటారన్నారు. క్రీడలలో జాతీయ స్థాయి ఇంటర్నేషనల్ అడాలని తెలిపారు. గ్రామ సర్పంచ్ గస్కంటి రవి మాట్లాడారు. క్రీడాకారులకు వాటర్ సదుపాయం కలిగిస్తానని తెలిపారు. అనంతరం గ్రామస్తులు ఎస్సై సాయన్నను శాలువాతో సత్కరించారు. ఈకార్యక్రమంలో సీనియర్ క్రీడాకారులు, జిల్లా ప్రధాన కార్యదర్శి గస్కంటి గంగాధర్, జిల్లా సంయుక్త కార్యదర్శి కులపాక నాగరాజ్, కార్యదర్శి మోహన్‌కోచ్‌లో రాజేశం, అనిల్, గ్రామస్తులు నర్సింగ్ దాస్ గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## వాటర్ ఫ్రీజ్ అందజేత

ఆదిలాబాద్, ప్రభాతవార్త:



తలమడుగు మండలంలోని బరంపూర్ గ్రామంలో శనివారం గుట్టపై ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ కమిటీ కోరిక మేరకు రూ. 1లక్ష రూపాయలు విలువ చేసే ప్యూరింగ్ డ్రింగ్ వాటర్ ఫ్రీజ్‌ను ఆదిలాబాద్ మార్నింగ్ వాకింగ్ టీమ్ సభ్యులు ఆధ్వర్యంలో విరాళం అందజేశారు. ఈకార్యక్రమంలో తలమడుగు జడ్పీటీసీ గోక గణేష్‌రెడ్డి, వాకింగ్ టీమ్ అధ్యక్షులు మేకల మల్లన్న, మాజీ జడ్పీటీసీ బాబన్న, శేఖర్ సెంట్, బీబీసీ గోవర్ధన్‌రెడ్డి, కృష్ణరెడ్డి, వేణుగోపాల్‌రెడ్డి, సంజీవ్‌రెడ్డి, ఎలుగు సంజీవ్, దివాకర్, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# నిరుద్యోగ యువ సంఘర్షణ బహిరంగ సభను విజయవంతం చేయాలి

**- మండల కాంగ్రెస్ అధ్యక్షుడు జలగం ప్రవీణ్**

*తంగళపల్లి, ప్రభాతవార్త :*

తంగళపల్లి మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు శనివారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జలగం ప్రవీణ్ మాట్లాడుతూ కొట్లాడి సాధించుకున్న రాష్ట్రంలో కొలువులేక నిరుద్యోగ యువత ఉసురు తీసుకుంటున్నారని అన్నారు. తన కుటుంబానికి ఉద్యోగాలిచ్చి, రాష్ట్ర యువతను ముఖ్యమంత్రి కేసీఆర్ మర్చిపోయారని మండిపడ్డారు. ఈ నెల 8వ తేదీన హైదరాబాదులో జరిగే నిరుద్యోగ సంఘర్షణ సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సభకు ఏఐసీసీ జాతీయ ఉపాధ్యక్షురాలు ప్రియాకం గాంధీ హాజరు కానున్నట్లు పేర్కొన్నారు. నిరుద్యోగుల తరపున కాంగ్రెస్ పార్టీ కొట్లాడుతుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక నిరుద్యోగులకు ఎలా న్యాయం చేస్తాం అనేది బహిరంగ సభలో వివరిస్తామన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వ నిరంకుశ పాలనను సమాధి చేసే వరకు ప్రతిఒక్కరూ పోరాడాలని తెలిపారు. ఉద్యోగులకు జీతాలు ఇవ్వని పరిస్థితి రాష్ట్రంలో ఉందని అని ఆరోపించారు. పేపర్ లీకేజీలు చేస్తూ నిరుద్యోగ యువతను నిండా ముంచిన ఘనత కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. ఈ సమావేశంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నేరెళ్ల నర్సింగం, జిల్లా కాంగ్రెస్ నాయకులు లింగాల భూపతి, రంగు




చంద్రయ్య, మండల పార్టీ ఉపాధ్యక్షులు గుగ్గిళ్ల శ్రీకాంత్‌గౌడ్, జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి మునిగల రాజు, మండల నాయకులు బాలసాని శ్రీనివాస్‌గౌడ్, ఆరెపల్లి బాలు, మైనార్టీ నాయకులు యండీ సలీం, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఒంటరి మహిళ ఇంటికి ఎసరు...

**- మురికి కాలువ నిర్మాణం కోసం తీసిన కాలువ..**
**- వరద నీరుతో ఇంటి నిర్మాణానికి ఎసరు...**

*సిరిసిల్ల అర్బన్, ప్రభాతవార్త :*

సిరిసిల్ల పట్టణం 12వ వార్డు చంద్రంపేటకు చెందిన ఎగోలపు దేవేంద్ర ఒంటరి మహిళ. చిన్న ఇంట్లో ఒక్కతే జీవితం వెళ్లదీస్తోంది. ఆమె ఇంటి పక్కకు మురికి కాలువ నిర్మాణం కోసం స్థానిక



కౌన్సిలర్ జేసీబీతో కాలువ తీశాడు. కొత్తగా మురికి కాలువ నిర్మాణం చేపడుతామని రెండు సంవత్సరాలు అవుతున్నా నిర్మాణం చేపట్టకపోవడంతో వర్షాకాలం వార్డులోని వరదంతా ఈమె ఇంటి నుంచే వెళ్తుంది. దీంతో ఇంటి కింద వరద పోటుకు రాళ్లుతేలి ఎప్పుడు కూలుతుందో తెలియదు. ఈ విషయంపై పలుమార్లు కౌన్సిలర్ ఇంటికి వెళ్లి అడిగితే కౌన్సిలర్ తల్లి తనను దూర్బాషలాడడంతో పాటు తన ఇంటికి రావద్దని బెదిరించిందని బాధితురాలు దేవేంద్ర పేర్కొన్నది. మున్సిపల్ అధికారులు స్పందించి తన ఇంటి వద్ద మోరి నిర్మాణం చేపట్టి తనకు న్యాయం చేయాలని దేవేంద్ర కోరుతున్నది.

# కన్నుల పండువగా శ్రీవేణుగోపాలస్వామి రథోత్సవం

*గంభీరావుపేట, ప్రభాతవార్త :*



గంభీరావుపేట మండలం కొత్తపల్లి గ్రామంలో శ్రీవేణుగోపాలస్వామి రథోత్సవం శనివారం కమణీయ రమణీయంగా కను ్నల పండువగా సాగింది. ఆలయం నుండి బయలుదేరిన స్వామివారిని రథోత్సవంపై పురవీధుల గుండా ఊరేగించారు. తొమ్మిది రోజుల తో పాటు జరిగిన శ్రీవేణుగోపాలస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా స్వామివారిని రథోత్సవంపై భక్తుల దర్శనార్థం ఊరేగింపు నిర్వహించారు. పెద్ద ఎత్తున భక్తులు భక్తిశ్రద్దలతో రథోత్సవంలో పాల్గొని స్వామివారికి మంగళహారతులు కట్న కానుకలను సమర్పించారు. రథోత్సవంలో ఎంపీపీ వంగ కరుణ సర్పంచ్ అక్కపల్లి స్వరూప రాజనర్సింహారెడ్డిలతో పాటు పలువురు నాయకులు రథోత్సవంలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. రథోత్సవం పురస్కరించుకొని గ్రామంలో జాతర సందడి నెలకొంది. రథోత్సవం తిలకించడానికి తరలివచ్చిన భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఆలయ కమిటీ అధ్యక్షులు నాగపురి శ్రీనివాస్‌గౌడ్, కమిటీ సభ్యులు దగ్గరుండి ఏర్పాట్లు పర్యవేక్షిస్తున్నారు. రథోత్సవం పురస్కరించుకుని గ్రామంలో పలు దుకాణాలు వెలిసి జాతర సందడి నెలకొంది.

# హనుమాన్ దీక్షాపరుల శోభాయాత్ర

*గంభీరావుపేట, ప్రభాతవార్త :*



గంభీరావుపేట మండల కేంద్రంలో హనుమాన్ దీక్షాపరులు శనివారం శోభాయాత్ర నిర్వహించారు. భక్తిశ్రద్దలతో హనుమాన్ స్వాములు పురవీధుల గుండా శోభాయాత్ర చేపట్టారు. శోభాయాత్రలో పలువురు హనుమాన్ దీక్షాపరులు పాల్గొన్నారు.

# మోకాళ్లపై నిరసన తెలిపిన పంచాయతీ కార్యదర్శులు

*తంగళపల్లి, ప్రభాతవార్త :*



తంగళపల్లి మండల కేంద్రంలో జూనియర్ పంచాయతీ కార్యదర్శులు చేస్తున్న శాంతియుత సమ్మె 9వ రోజుకు చేరింది. ఈ మేరకు జూనియర్ పంచాయతీ కార్యదర్శుళు మోకాళ్లపై వినూత్న నిరసన తెలిపారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శులు మాట్లాడుతూ తమ న్యాయమైన డిమాండ్లను రాష్ట్ర ప్రభుత్వం నెరవేర్చాలన్నారు. తమను రాష్ట్ర ప్రభుత్వం రెగ్యూలరైజ్ చేసేంతవరకు పోరాటం చేస్తామని పేర్కొన్నారు. ఇకనైనా ప్రభుత్వం స్పందించాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు తదితరులు ఉన్నారు.

# కొనుగోలు కేంద్రాలు ప్రారంభోత్సవాలకే పరిమితమా

**- బిజెపి రాష్ట నాయకుడు సునీల్‌రెడ్డి**

*రామగిరి - ప్రభాతవార్త*

ప్రభుత్వం ఎంతో ఆర్భాటంగా కొనుగోలు కేంద్రాలను ప్రారంభోత్సవాలు చేసి వదిలేస్తే సరిపోతుందా రైతుల అవసరాలు తీరా ్చల్సిన భాద్యతలు లేవా అని బిజెపి రాష్ట్ర నాయకుడు చందుపట్ల సునిల్‌రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని సెంటనరికాలనిలోని వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాల్లో రైతుల ధాన్యాన్ని తేమ ఉందని చెపి ్ప ఇన్ని రోజులు కొనుగోల చేయలేదన్నారు. ప్రభుత్వం సూచించిన విధంగా ఎందుకు కొనుగోలు చేయటం లేదని మళ్లీ వర్షాలు వస్తే రైతుల పరిస్థితి ఏమిటని ఆయన ప్రశ్నించారు. ప్రజాప్రతినిధులు రిబ్బన్‌కటింగ్‌కు ఫోటోలు దిగటమే తప్ప రైతుల సమస్యలు పట్టించుకోవటం లేదన్నారు. ప్రభుత్వానికి రైతులపట్ల చిత్తశుద్ధి ఉంటే వెంటనే తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల బిజెపి ఇంఛార్జి మెలుమూరి శ్రీనివాస్, సోషల్‌మీడియా ఇంఛార్జీ తొట్ల రాజు, కుంట చక్రి, జానీబాయి, ఊదరి కొమురయ్య, రేణుకుంట్ల విజయ్, మబ్బు సతీష్ తదితరులు ఉన్నారు.

# అంగన్‌వాడీలో ఘనంగా వార్షికోత్సవ వేడుకలు

*కోనరావుపేట,ప్రభాతవార్త*



కోనరావుపేట మండలం నిజామాబాద్ గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో ఘనంగా వార్షికోత్సవ వేడుకలు నిర్వహించారు. శనివారం ఐసీడీఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో సర్పంచ్ కేతిరెడ్డి జగన్‌రెడ్డి, వైస్ ఎంపీపీ వంగపల్లి సుమలతలు ముఖ్య అతిథిలుగా విచ్చేసి, మాట్లాడారు. కేంద్రాల్లో అందించే పౌష్టికాహారం, గర్భిణీలు, బాలింతలు, తల్లులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. 3-5 పిల్లలను ప్రైవేట్ స్కూల్‌కు కాకుండా అంగన్‌వాడీ కేంద్రంలో పిల్లలకు శారీరకంగా, మానసికంగా ఎదుగుతారని అన్నారు. అనంతరం చిన్నారులకు గ్రాడ్యుయేషన్ డే నిర్వహించి, ఐదేళ్ల పిల్లలకు ఫ్రీ స్కూల్ సర్టిఫికేట్స్‌ను అందజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్‌లు ఇనుకొండ విజయలక్షిన్మ, బూరుగుపల్లి విజయలక్ష్మి, ఆయాలు సింగం శ్యామల, తాళ్లపల్లి మల్లవ్వ, గర్భిణీలు, బాలింతలు, పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు

# ఘనంగా నిజామాబాద్‌లో శోభయాత్ర

*కోనరావుపేట,ప్రభాతవార్త*



కోనరావుపేట మండలం నిజామాబాద్ గ్రామంలో శ్రీ వేంకటేశ్వర స్వామి శోభయాత్ర ఘనంగా నిర్వహించారు. శనివారం స్వామి ఉత్సవ మూర్తులను పల్లకి సేవాపై ప్రతిష్టించి, భక్తుల కొలాటాలు, భజన సంకిర్తనల మధ్య పురవీధుల గుండా ఊరేగింపుగా తీసుకవెళ్లారు. దీంతో స్వామి వారికి భక్తులు మంగళహారతులతో స్వాగతం పలికి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వామి వారి తీర్థ ప్రసాదాలను స్వీకరించి, స్వామి వారి కృపకు పాత్రులైయ్యారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కేతిరెడ్డి అరుణ, వైస్‌ఎంపీపీ వంగపల్లి సుమలత, అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.

# తడిసిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలి

**- ఎక్లాస్‌పూర్‌లో రైతుల ఆందోళన**

*మంథని రూరల్ - ప్రభాతవార్త*

ఆకాల వర్షంతో తడిసిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లో వెంటనే కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తూ బస్తాకు రెండుకిలోల చొప్పున కటింగ్ చేయటాన్ని నిరసిస్తూ శనివారం మండలంలోని ఎక్లాస్‌పూర్ గ్రామ రైతులు ఆందోళన చేశారు. మంథని- కాటారం ప్రధాన రహదారిపైన భైఠాయించిన రైతులు దాదాపు రెండు గంటల పాటు రాస్తారోకో చేశారు. దీనిలో కిలోమీటర్ వరకు వాహనాలు నిలిచిపోయాయి. ప్రభుత్వం తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేస్తామని చెపుతున్న కేంద్రాల్లో కొనుగోలు చేయటం లేదని వెంటనే ధాన్యం కొనుగోలు చేయాలని వారు డిమాండ్ చేశారు. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని రైతులకు సర్ధిచెప్పి ఆందోళనను విరమింప చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చెన్నవేన సదానందంతో పాటు గ్రామ రైతులు వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

# తల్లితండ్రులకు వద్దిరాజు సహోదరులు ఘన నివాళ్ళు

*ఇనుగుర్తి, మే 6, ప్రభాతవార్త*

మండల కేంద్రానికి చెందిన వద్దిరాజు నారాయణ,వెంకట నర్సమ్మ దంపతులకు కుమారులు ఎంపి వద్దిరాజు రవిచంద్ర విజయలక్ష్మి,వద్దిరాజు కిషన్ శశిరేఖ,వద్దిరాజు దేవెందర్ ఇందిర, వద్దిరాజు వెంకన్న ఉమామహేశ్వరీలు శనివారం వద్దిరాజు నారాయణ,వెంకట నర్సమ్మ దంపతుల స్మృతి వనంలో విగ్రహాలకు పూలమాలలు వేసి ఘననివాళ్ళుర్పించారు. కాగ ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ రాంమూర్తి, పిఏసిఎస్ చైర్మెన్ మర్రి రంగారావు, వద్దిరాజు శ్రీనివాస్, దీకొండ వెంకన్న, భద్రీ,వేం రాంచంద్రారెడ్డి,శ్రీనివాస్ రెడ్డి,బిఆర్ఎస్ నాయకులు రాజశేఖర్, రవి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళల ఆత్మ గౌరవాన్ని రెట్టింపు చేసేలా అనేక నూతన సంస్కరణలు

## -ఎమ్మెల్యే జోగురామన్న

ఆదిలాబాద్, ప్రభాతవార్త:

మహిళల ఆత్మ గౌరవాన్ని రెట్టింపు చేసేలా అనేక నూతన సంస్కరణలను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తోందని, మహిళలు అన్ని రంగాల్లో ఎదగాలన్న సదుద్దేశంతో ముందుకు సాగుతోందని ఎమ్మెల్యే జోగురామన్న అన్నారు. జిల్లా కేంద్రంలోని టీటీడీసీ సమావేశ మందిర ప్రాంగణంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా జైనథ్, మావల, ఆదిలాబాద్ గ్రామీణ మండలాల ఐకేపీ మండల సమాఖ్య సభ్యులకు ట్రాక్టర్‌లను పంపిణీ చేశారు. కస్టమ్ హైరింగ్ పద్ధతిన ట్రాక్టర్లను అవసరమైన వారు వాటిని వినియోగించుకొని సమాఖ్యలకు అద్దె చెల్లించనున్నారు. ఇందుకు ఆయా మండల సమాఖ్యలు ఏడున్నర లక్షల రూపాయలను చెల్లించగా, ప్రభుత్వం రెండున్నర లక్షల సబ్సిడీని అందించింది. ఈనేపథ్యంలో ఆయా మండలాలకు కేటాయించిన ట్రాక్టర్లను ఎమ్మెల్యే ప్రత్యేక పూజలతో ప్రారంభించారు. అనంతరం సభ్యులకు వాటిని పంపిణీ చేశారు.



ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కస్టమ్ హైరింగ్ సెంటర్ల కోసం ఐకేపీ మండల సమాఖ్యలకు ఒక్కొక్క ట్రాక్టర్‌ను అందిస్తున్నట్లు తెలిపారు. ట్రాక్టర్లు అవసరమైన వారు వాటిని వినియో గించుకొని అద్దె చెల్లించాలని, తద్వారా సమాఖ్యలకు ఆదాయం లభిస్తుందన్నారు. ఇదిలా ఉంటే బీజేపీ పార్టీ సీనియర్ మైనార్టీ నాయకులు అబ్దుల్ ఖాసీం ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈకార్య క్రమంలో డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డి, జైనథ్ ఎంపీపీ మార్శెట్టి గోవర్ధన్, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు అలాల్ అజయ్, నాయకులు నల్ల రాజేశ్వర్ పాల్గొన్నారు.

# ఈసారి నిర్మల్‌లో ఎగిరేది కాషాయ జెండానే

## - మాజీ ఎమ్మెల్యే, బీజేపీ నేత మహేశ్వర్‌రెడ్డి

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :

ఈసారి నిర్మల్ నియోజకవర్గంలో ఎగిరేది కాషాయ జెండా అని నిర్మల్ మాజీ ఎమ్మెల్యే, బీజేపీ నేత మహేశ్వర్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. శనివారం మామడ మండలంలోని కమల్‌కోట్ గ్రామానికి చెందిన 150 మంది యువకులు మామడ మండలం కమల్‌కోట్ సుధీర్‌రెడ్డి,



శ్రీరామ్‌రెడ్డి, నరేంధర్‌రెడ్డి, దేవెంధర్‌రెడ్డి, మాజీ ఎంపిటిసి శ్రీనివాస్‌ల ఆధ్వర్యంలో దాదాపు 150 మంది యువకులు ఏలేటి మహేశ్వర్‌రెడ్డి సమక్షంలో బీజేపీలో చేరారు. గ్రామంలో భారీ బైక్‌ర్యాలీ నిర్వహించారు. ఆడ పడుచులు మంగళహారతులతో మహేశ్వర్‌రెడ్డికి ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో మహే శ్వర్‌రెడ్డి మాట్లాడుతూ మంత్రి ఇంద్ర కరణ్‌రెడ్డి అవినీతి, అక్రమాలపై విరిచు కుపడ్డారు. మాయమాటలతో తొమ్మి దేళ్లుగా అధికారంలో ఉన్న కబ్జాల రెడ్డి, తన సొంత కుటుంబ సభ్యుల ఆస్థులనఢ పెంచుకోవడం తప్పా, ప్రజలకు ఎలాంటి న్యాయం చేయలేక పోయారని విమర్శించారు. కమల్ కోట్‌లో కనీసం ఒక్క డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్లు కట్టించలేని మంత్రి, తన సొంతూరు ఎల్లపల్లిలో మాత్రం ఇండ్లు కట్టించాడని మంత్రిపై మండి



పడ్డారు. దొంగ హామీలతో ప్రజలను మోసం చేస్తున్న జూట మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డికి ప్రజలు గుణపాఠం చెప్పే రోజులు దగ్గరకు వచ్చా యని అన్నారు. మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి కబ్జాలు, అవినీతి పలన నుంచి నిర్మల్ ప్రజలకు విముక్తి కల్పిస్తాం అని హామీనిచ్చారు. కేంద్రంలో ప్రధాని మోడీ నాయకత్వంలోని బీజేపీ ప్రభుత్వం తెలంగాణ లోనూ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా, మండల బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సమ్మర్ క్యాంపు ముగింపు కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు

నిర్మల్, ప్రభాతవార్త :



ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బోథ్ మండల కేంద్రంలోని స్థానిక తెలంగాణ సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాలలో ఏప్రిల్ 22న ప్రారంభమై 6 మే వరకు ఈ సమ్మర్ క్యాంపులో వివిధ రంగాలలో హైదరాబాద్ నుంచి వచ్చి ఆదిత్య సంజయ్ బృంధం విద్యార్థులకు మెలకువలను నేర్పించారు. ఈ సమ్మర్ క్యాంపులో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా నుంచి తెలంగాణ సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాల, ఏకలవ్య ఫౌండేషన్ ట్రైబల్ వెల్ఫేర్ నుంచి మొత్తం 200 మంది విద్యార్థులు ఈ సమ్మర్ క్యాంపులో పాల్గొని హైదరాబాద్ నుంచి వచ్చిన ట్రైనింగ్ బృంధం విద్యార్థులకు డిజైనింగ్, రాజకీయాల్లో పరిజ్ఞానం, లీడర్ షిప్‌లో క్వాలిటీస్ విశ్వసంలో నక్షత్రాలు వాటిలోని మెలకువలను విద్యార్థులకు నేర్పించారు. ఈ సమ్మర్ క్యాంపులో పాల్గొన్న విద్యార్థులకు ప్రశంసాపత్రాలను అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే బాపురావు మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు అన్ని రంగాల్లో ముందుండాలని చదువును కష్టంతో కాకుండా ఇష్టపడి చదవాలని అన్నారు. విద్యార్థులు చదువులో రాణించి మంచి ఉన్నత స్థానంలో నిలవాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం గురుకుల పాఠశాలల్లో సమ్మర్ క్యాంపులనఢ ఏర్పాటుచేసిందని తెలిపారు. అలాగే అంబేద్కర్ తన జీవితంలో ఎప్పుడూ కూడా సుఖాలు చూడలేదని అడుగడుగునా అవమానాలు ఎదుర్కొని కష్టాలను ఎదిరించి దేశానికి ఆదర్శంగా, మార్గదర్శకుడిగా మారాడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో క్యాంపు కో ఆర్డినేటర్ స్వర్ణలత, గురుకుల ఉపాధ్యాయులు జడ్పిటిసి సంధ్యారాణి, మార్కెట్ చైర్మెన్ రుక్మన్‌సింగ్, ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు , అధికారులు పాల్గొన్నారు.

# క్రీడాకారుల నైపుణ్యతను వెలికి తీసేందుకు చీఫ్ మినిస్టర్ కప్ 2023

దండేపల్లి, ప్రభాతవార్త



గ్రామ స్థాయిలో ఉన్న క్రీడాకారుల నైపుణ్యతను వెలికి తీసేందుకే తెలంగాణ ప్రభుత్వం ముఖ్యమంత్రి కేసిఆర్ చీఫ్ మినిస్టర్ కప్ 2023 ప్రవేశపెట్టారని దండేపల్లి ఎంపీపీ గడ్డం శ్రీనివాస్ అన్నారు. శనివారం మండల పరిషత్ కార్యాలయంలో చీఫ్ మినిస్టర్ కప్ 2023 అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్ అధ్యక్షతన మండల కమిటీ సభ్యులచే సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో గ్రామ స్థాయిలో క్రీడ నైపుణ్యత కలిగిన 15 సంవత్సరాల వయస్సు నుండి 36 సంవత్సరాల వయస్సు వరకు గ్రామ స్థాయిలో యువతీ యువకులను ఎంపిక చేసి మండల స్థాయికి 12 మే 2023 తేదీలోగా సమర్పించాలి వీరికి మండల స్థాయిలో 15 మే నుండి 17 మే వరకు పోటీలు నిర్వహించి రాష్ట్ర స్థాయికి 28 మే నుండి 31 మే వరకు నిర్వహిస్తారు. కాబట్టి గ్రామ స్థాయిలో క్రీడా నైపుణ్యత ఉన్న ఆసక్తిగల యువతీ యువకులు క్రీడా పోటీలలో పాల్గొనవచ్చు. పోటీలో పాల్గొనే జాబితాను జెడ్పిహెచ్ఎస్ పిడి రవికి లేదా మండల పరిషత్ కార్యాలయం నందు ఇట్టి జాబితాను 11వ తేదీ లోపు అందజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు ఎంపిడిఓ మల్లేశం, డిప్యూటీ తహసిల్దార్ విజయ, ఎస్ఐ కె. ప్రసాద్, ఆర్ఐ రంజిత్, జెడ్పిహెచ్ పిడి ఎస్ రది, సిఆర్పి నరేష్, ఎంపీపీ సీనియర్ అసిస్టెంట్ అరుణ్ పాల్గొన్నారు.

# దళితబంధు అవినీతిపై కండ్లకు గంతలతో నిరసన

ఆదిలాబాద్, ప్రభాతవార్త:




ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో బాబు జగ్జీవన్ రామ్ విగ్రహం ఎదుట నల్ల గుడ్డలను కండ్లకు కట్టుకొని ఎమ్మార్పీఎస్ నాయకులు నిరసన వ్యక్తం చేశారు. ఈసందర్భంగా ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ ఆరెల్లి మల్లేష్ మాదిగ మాట్లాడారు. దళిత బంధు పథకంలో అవినీతి అక్రమాలు కమిషన్లు తీసుకున్న ఎమ్మెల్యేల చిట్టా నా దగ్గర ఉందని రాష్ట్ర ముఖ్యమంత్రి స్వయంగా ప్రకటించడం జరిగిందని, మరి దళిత బంధులో అవినీతికి పాల్పడ్డా ఎమ్మెల్యే లిస్టును తక్షణమే బయట పెట్టాలని రాష్ట్ర ముఖ్యమంత్రిని డిమాండ్ చేశారు. అలాగే రాష్ట్ర గవర్నర్ తక్షణమే అవినీతి పాల్పడ్డా ఎమ్మెల్యే లిస్టును సీఎం దగ్గర నుంచి తెచ్చుకోవాలని, ఇదే సందర్భంలో రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం అవినీతికి పాల్పడ్డ ఎమ్మెల్యేలపై సుమోటో కేసు నమోదు చేయాలన్నారు. ఈకార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా కో కన్వీనర్లు పాలేవు గణేష్ మాదిగ, బరుకుంట సుభాష్ మాదిగ, ఉప్పులేటి శ్రీను మాదిగ, ఆరెపల్లి గణేష్ మాదిగ, దుబ్బాక చందు మాదిగ, పసుల శ్రీకాంత్ మాదిగ పాల్గొన్నారు.

# మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరికలు

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :



ముఖ్యమంత్రి కేసీఆర్ అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై ఇతర పార్టీల నుంచి బీఆర్ఎస్‌లో చేరడానికి చాలామంది ఆసక్తి చూపుతున్నారని మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి అన్నారు. శనివారం రాంనగర్ (16వ వార్డు) కౌన్సిలర్ తారక వాణి రఘువీర్ దంపతులు కాంగ్రెస్ పార్టీ వీడి తమ అనుచరులతో కలిసి మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి గులాభి కండువావేసి సాదరంగా వారిని పార్టీలోకి ఆహ్వానించారు.

# పేర్సపెన్ దేవాలయాల అభివీద్ధికి ప్రత్యేక కృషి

జైనూర్, ప్రభాతవార్త :

ఆదివాసిల కుల దేవతలు పేర్సపెన్ దేవాలయాల అభివృద్ధికి ప్రత్యేక కృషి చేస్తామని ఆసిపాబాద్ ఎమ్మెల్యే ఆత్రం సక్కు అన్నారు. శినవారం మండలంలోని దేవుగూడ గ్రామంలో నాగ్బిడియ మెస్రం శంశయుల పేర్సపెన్ ఉత్సవాల్లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వైశాఖ మాసంలో అత్యంత భక్తి శ్రద్ధలతో జరుపుకునే ఉత్సవాలకు ప్రతీ ఒక్కరూ పాల్గొని సంస్కృతి సంప్రదాయాలను కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు. పేర్సపెన్ దేవాలయాల్లో భక్తుల సౌకర్యార్థ త్రాగునీరు, మరుగుదొడ్లు సదుపాయం కల్పిస్తామని అన్నారు. జైనూర్ మండలంలో ఏడు పేర్సపెన్ దేవాలయాల్లో భక్తుల కోసం ఒక్కో షెడ్ నిర్మాణానికి రూ. 3 లక్షల చొప్పున నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ చిర్లె లక్ష్మణ్ యాదవ్, సర్పంచ్‌లు ఆత్రం షార్జా బాయి, ఆత్రం జాలీంషా, దరంసింగ్, బిఆర్ఎస్ యువ నాయకులు మెస్రం అంబాజీరావు, పేర్సపెన్ కటోడ మెస్రం మారు, మెస్రం దౌలత్‌రావు, తదితరులు పాల్గొన్నారు.

